బీసీ వెల్ఫేర్ ఈడీగా కుష్బూ కొఠారి

అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ ఈడిగా కుష్బూ కొఠారి శనివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈడీగా పనిచేస్తున్న నాగముణి పదవీ విరమణ చేయటంతో నూతనంగా బీసీ వెల్ఫేర్ ఎంపవర్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ నేపథ్యంలో కారాలయంలో బాధ్యతలను స్వీకరించిన ఆమెకు కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ ఆర్.విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ గోవిందరాజులు, టైపిస్టు వెంకటేష్, రికార్డు అసిస్టెంట్ రమేష్‌బాబు అభినందనలు తెలిపారు.

గ్యాస్ సిలిండర్ తీసుకెళ్తున్న వినియోగదారుడు

గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం

బుక్ చేసిన పది రోజులకూ అందని వైనం
ఇబ్బందుల్లో వినియోగదారులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

బొమ్మనహాల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు వంట గ్యాస్ సిలిండర్లు సకాలంలో సరఫరా చేయడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా దాదాపు అన్ని కుటుంబాల వారూ వంట చేసేందుకు గ్యాస్ వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా కుటుంబాలు గ్యాస్ కనెక్షన్లు పొందాయి. వినియోగదారులు గ్యాస్ బుక్ చేస్తే కంపెనీ సిబ్బంది ఒక్కో సిలిండర్‌కు రూ.1,290 వసూలు చేస్తున్నారు. దీనికి తోడు ఇంటి వద్దకు వచ్చి సిలిండర్ ఇవ్వాలని నిబంధన ఉన్నా సరఫరా చేయడం లేదని పేర్కొంటున్నారు. బళ్లారి-కణేకల్ ప్రధాన రహదారి వద్దకు వచ్చి సిలిండర్ తీసుకెళ్లాలని కంపెనీ సిబ్బంది పేర్కొంటున్నారని, ఈ విషయమై కంపెనీ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి అర కిలోమీటర్ దూరం ఉందని, దీంతో వికలాంగులు, వృద్ధులు సిలిండర్ తీసుకెళ్లడానికి కూలీలను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికి తోడు సిలిండర్ లీకేజీ అవుతున్నా, రెగ్యులేటర్ పని చేయకపోయినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రయివేటు మెకానిక్‌లను ఆశ్రయించి అదనంగా సొమ్ము చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి, హాస్టళ్లకు, హోటళ్లకు కూడా సిలిండర్లు సక్రమంగా సరఫరా చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యాస్ బుక్ చేసిన మూడు రోజులకే సిలిండర్ ఇంటి వద్దకే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

జిఎస్‌టి మాటున జీరో వ్యాపారం..

'హిందూపురం పట్టణంలో నివాసం ఉంటున్న రమేష్ తన కూతురి వివాహం కోసం పట్టణంలోని మెయిన్ బజారులో ఉన్న ఓ బంగారు దుకాణంలో బంగారం కొనుగోలు చేశారు. అయితే దుకాణం యజమాని ఎటువంటి బిల్లులూ ఇవ్వకుండా తెల్లకాగితంపై రాసి ఇచ్చారు. బిల్లు అడిగినప్పటికీ ఇవ్వలేదు'.

'పట్టణంలో నివాసం ఉంటున్న అబ్దుల్లా కూలి పని చేసుకుంటు జీవనం చేస్తున్నాడు. తన కూతురికి వివాహం నిశ్చయం కావాడంతో పట్టణంలో ఉన్న బంగారు దుకాణంలో 20 గ్రాముల బంగారం కొనుగోలు చేశారు. ఇతనికి కూడా బిల్లులు ఇవ్వకుండా తెల్ల కాగితంపై రాసి ఇచ్చారు'.

ఉమ్మడి అనంత జిల్లాలో నెలకు రూ.30 కోట్ల వ్యాపారం
ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
అనుమతులు లేనిదే దాడులు చేయలేమంటున్న అధికారులు

హిందూపురం పట్టణంలోని బంగారు దుకాణాలు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో ఏ షాపుకు వెళ్లి ఏ వస్తువు కొన్నా.. ఎవరూ బిల్లులు ఇవ్వరు. ఎవరైన ఆదాయ పన్నుల శాఖ కార్యాలయానికి సమర్పించాలని ఉద్యోగులు అడిగితే తప్ప బిల్లులు ఇవ్వరు. వారికి ఇవ్వాలన్నా అన్ని పన్నులు చేర్చి బిల్లులు ఇస్తున్నారు. బంగారు వ్యాపారులు సిండికేట్‌గా మారి పక్కన ఉన్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఎటువంటి పన్నులు చెల్లించకుండా కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయింయడంతోనే ఎవరూ బిల్లులు ఇవ్వడం లేదన్నది అక్షరసత్యం. నేడు అక్షర తృతీయ కావడంతో ఒక గ్రాము బంగారం అయినా కొనుగోలు చేయాలన్న సెంటిమెంట్‌ను వ్యాపారులు ఆదాయంగా మార్చుకుంటు అక్రమ సంపాదనకు ద్వారాలను తెరిచారు.

జిల్లాలో బంగారం వ్యాపారులు ప్రభుత్వానికి భారీ మొత్తంలో బురిడీ వేస్తున్నారనడానికి ఈ సంఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. భారీ లాభాల కోసం కొందరు జీరో బిజినెస్‌కు దిగుతున్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు ఎగ్గొట్టేందుకు బిల్లుల్లేని బంగారాన్ని భారీగా దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే ఇతర ప్రాంతాలకు కూడా ఇక్కడి నుంచే సరఫరా చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ వ్యాపారంలో కొందరు భారీగా వెనకేసుకుంటున్నట్లు సమాచారం. దీనిపై వాణిజ్యశాఖ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఖజానాకు జమ కావాల్సిన పన్నులు చెల్లించకుండా జేబులు నింపుకుంటున్నారు. చెన్నై, కోయంబత్తూరు, బెంగళూరు, ముంబై తదితర పాంతాల నుంచి బంగారం బిల్లులు లేకుండా కొనుగోలు చేసి తెచ్చి అమ్ముకుంటున్నారు. అనేకమంది వ్యాపారులు వార్షిక లావాదేవీలు రూ.కోటి లోపు చూపించి ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లించకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇలాంటి వ్యాపారం లాక్‌డౌన్ సమయం నుంచి మరింత ఊపందుకుంది. కొంతమంది దొంగ బంగారం కొనుగోలు చేసి కరిగించి ఆభరణాలు చేసి వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల వరుసగా కర్నాటక పోలీస్ అధికారులు పట్టుకుంటున్న బంగారం కేసులే ఇందుకు నిదర్శనం.

బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు..

బంగారం వ్యాపారం బిస్కెట్ల రూపంలో హోల్‌సేల్‌గా జరుగుతుంది. అందుకు సంబంధించిన నగదు లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారా జరుగుతాయి. అయితే వ్యాపారులు బిల్లులు లేకుండా తక్కువ ధరకు బంగారాన్ని నేరుగా నగదు చెల్లించి కొనుగోలు చేస్తారు. ఈ బంగారమంతా బ్లాక్‌లో వ్యాపారం జరుగుతుంది. దీంతో ప్రభుత్వానికి పన్నులు చెల్లించకపోవడంతోపాటు, నల్ల డబ్బు చలామణి అవుతుంది. ఇదే తరహాలో కొనుగోలుదారులకు కూడా బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు గండిపడుతోంది. మరోవైపు కొనుగోలు దారులూ నష్టపోయే పరిస్థితి ఉంది.

లైసెన్స్ లేకుండానే వ్యాపారం..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 70 నుంచి 80 మంది వరకూ లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు. మరో 100 మంది వరకు ఎలాంటి లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తున్నారు. హిందూపురం పట్టణంలో 20 నుంచి 30 మంది వరకూ లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు. మరో 50 మంది ఎలాంటి లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తున్నారు. లైసెన్సు ఉన్న వారు సైతం ఎక్కువ వ్యాపారం బిల్లులు లేకుండానే సాగిస్తున్నారు. లైసెన్సులు లేని వారు అసలు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదు. ఆ ప్రకారం నెలకు సుమారుగా రూ.30 కోట్ల బంగారం వ్యాపారం జరిగితే సగం అంటే రూ.15 కోట్లకు బిల్లులు ఉండవు. తద్వారా నెలకు రూ.కోటికి పైగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఆ ప్రకారం ఏడాదికి రూ.12 కోట్ల మేర ఖజానాకు రాకుండా పోతోంది.

బిల్లులు లేకుండా వ్యాపారం..

బంగారం టోకుగా ఇలా జరుగుతుండగా చిల్లర వ్యాపారులు అంటే..బంగారం తయారీ పేరుతో దుకాణాలు నిర్వహిస్తున్న వారు బిల్లులు లేని బంగారం కొనుగోలు చేసి ఆభరణాలు తయారుచేసి విక్రయిన్నారు. కొంత బంగారాన్ని కరిగించి బిస్కెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి బిస్కెట్లు బ్లాక్‌మనీ ఉన్నవారు కొనుగోలు చేసి అధిక ధరలు వచ్చినప్పుడు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. భారీగా జీరో వ్యాపారం జరుగుతుంటే గుడ్లప్పగించి చూస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. బిల్లులు ఇవ్వకుండా జరిగే వ్యాపారాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వాణిజ్య శాఖ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ కమిషనర్‌ను అడిగితే.. కమిషనర్ అదేశాలు లేనిదే తాము దాడులు నిర్వహించడానికి అధికారాలు లేవని అంటున్నారు. అధికారులకు అన్ని అధికారాలు ఉన్నా, వ్యాపారులు ఇచ్చే మాముళ్లతో ఉన్న చట్టాలను వ్యాపారులకు చుట్టాలుగా మార్చారు. దీంతో జీరో వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా జరుగుతోంది.

ఎసిబి దాడులు జరిగినా మార్పులు లేవు..

రెండు నెలల క్రితం హిందూపురం పట్టణంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.30 వేలు లంచం తీసుకొంటూ అవినీతి అధికారులు అడ్డంగా దొరికారు. దీంతో అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు మరో మగ్గురిపై కేసులు నమోదు చేశారు. అయినప్పటికి ఈ శాఖలో మార్పు రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బంగారు దుకాణాలపై దాడులు నిర్వహించాలి. బిల్లులు ఇవ్వకుండా వ్యాపారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలి. శాఖాపరమైన చర్యలు తీసుకుంటే, ప్రభుత్వానికి కోట్లాది రూపాయాల ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

విద్యుత్ శాఖ ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న అనంత వాటర్ ప్లాంట్స్ అసోసియేషన్ సభ్యులు

అయినకాడికి దండుకో..

విద్యుత్ శాఖ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

ప్రజాశక్తి - అనంతపురం

సాధారణ ప్రజలు ఒక నెల విద్యుత్ బిల్లు చెల్లించటం ఆలస్యం అయితేనే అధికారులు సరఫరా నిలిపి వేస్తారు. అయితే తమకు కావాల్సింది అందితే చాలు ఇక నిబంధనలు తరువాయి అన్న చందంగా కొందరు అధికారుల తీరు వుండడంతో యావత్తు విద్యుత్ శాఖ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ఘటన ఇటీవల స్వయానా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా చర్యలు మాత్రం శూన్యం. వివరాల్లోకి వెళ్తే.. వేసవి కావటంతో శుద్ధజలం వ్యాపారానికి డిమాండ్ పెరిగింది. అయితే ఇదే అదనుగా నీటి వ్యాపారం చేసే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగింది. సాధారణ సమయంలో కన్నా నాలుగింతలు వ్యాపారం పెరిగింది. అనంతపురం, పరిసర ప్రాంతాల్లో సుమారుగా 300 నీటి శుద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటి అనుమతుల నిబంధనలు అటుంచింతే కనీస పరిమితులు లేకుండా వ్యాపారం చేస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. మరో వైపు విద్యుత్ అధికారుల అండతో బల్లకింద చేతులు తడిపి వ్యాపారం చేసే వారు అధికమవుతున్నారు. సాధారణంగా నీటి శుద్ధి కేంద్రాలను విద్యుత్ శాఖ కమర్షియల్ రంగంగా పరిగణలోకి తీసుకుని క్యాటగిరి 2 గా గుర్తించింది. ఆజాద్ నగర్‌లోని ఓ ప్లాంట్ యాజమాని అధికారులకు బాగానే పైసలు ముట్టచెప్పినట్లు వినికిడి. అయితే కొందరు వ్యాపారులు రాజకీయ, అంగ బలంతో నిబంధనలు మరుగున పెట్టి క్యాటగిరి 3గా బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని స్వయానా అనంత వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు విద్యుత్ శాఖ ఎస్ఇ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ విషయంలో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పదుల సంఖ్యలో ప్లాంట్ల యాజమానులు విద్యుత్ శాఖ కళ్లుగప్పి వ్యవహరిస్తుండడంలో ఆంతర్యం అర్థంకావడం లేదు. ఇటప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నిబంధనలను అందరికీ ఒకే విధంగా అమలు చేస్తారా లేదా చూడాల్సివుంది.

ఉత్సాహభరితంగా హాకీ టోర్నమెంట్

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన శ్రీ సత్యసాయి జిల్లా హాకీ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈనెల 21వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం రెండవ రోజు శనివారం వర్షం కారణంగా మధ్యాహ్నం ఆలస్యంగా హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ధర్మవరం బాస్కెట్‌బాల్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో అన్ని క్రీడలకు ఈ క్రీడా మైదానం ఒక వేదికగా మారడం హర్షనీయమన్నారు. ఈ హాకీ పోటీలు పూర్తి అయిన తర్వాత ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విజేతలలో విన్నర్స్ కు 50 వేల రూపాయలు, రన్నర్స్ కు 25వేల రూపాయలు, మూడవ బహుమతిగా పదివేల రూపాయలు తన సొంత ఖర్చుతో క్రీడాకారులకు పంపిణీ చేస్తానని వారు హామీ ఇవ్వడం పట్ల నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఏపీ హాకీ ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జనరల్ సెక్రెటరీ బంధనాదంసూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈ హాకీ క్రీడలు లేట్ బిఎస్ రాయుడు మెమోరియల్ 13వ హాకీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్టిక్ సీనియర్ మెన్ హాకీ ఛాంపియన్‌షిప్-2023 నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 జిల్లాల నుంచి హాకీ జట్లు పాల్గొంటున్నానని తెలిపారు. హాకీ పోటీల్లో పాల్గొనే వారందరికీ కూడా సాయి నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో ఉచిత వసతి, ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఈనెల 24న ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఊక అశ్వర్థ నారాయణ, ఉడుముల రామచంద్ర, కట్టం వీరనారాయణ, శ్రీ సత్య సాయి జిల్లా పిఇటి అసోసియేషన్ అధ్యక్షులు ఓబులేసు, అనిల్ కుమార్, రఘునాథరావు, అరవింద్ గౌడ్, చంద్రశేఖర్, చందు, అమురుద్దీన్, కిరణ్, ఆమీ నూరుల్లా, ఊక రాఘవ, నారాయణస్వామి, మారుతి కుమార్, జాకీర్, హాసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా సాగుతున్న హాకీ టోర్నమెంట్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరయ్యేనా ..?

సెల్ఫీ ఛాలెంజ్‌లో 'సామకోటి'

ప్రజాశక్తి బుక్కపట్నం

మండల కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి నిధులు మంజూరు చేసి పూర్తిచేయాలని టిడిపి సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సెల్ఫీ ద్వారా ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2019 వ సంవత్సరంలో దాదాపు నాలుగు ఎకరాల స్థలంలో మూడు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించారన్నారు. అయితే నిధులు విడుదల జాప్యంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. 2020- 21 వ సంవత్సరంలో 9 లక్షల రూపాయలు మంజూరు కావడంతో తిరిగి పనులు ప్రారంభించగా 2021 జూలై నెలలో రూ. 55 లక్షల మంజూరన్నట్లు అంగీకార పత్రం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కోట్ల రూపాయల మేర నష్టపోవడంతో భవననిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న మండల కేంద్రంలోని ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం సొంత భవనం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు కలుగజేసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

అర్ధాంతరంగా ఆగిన భవనాన్ని సెల్ఫీ ఛాలెంజ్‌లో చూపుతున్న నాయకులు 'సామకోటి'

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్టీ కమిషన్ సభ్యులు, నాయకులు, అధికారులు

బాలికలపై పని మనుషుల పెత్తనం

గిరిజన గురుకుల పాఠశాల బాలికల ఆవేదన
సిబ్బంది బదిలీకి ఎస్టీ కమిషన్ సభ్యుడి ఆదేశాలు

తనకల్లు : మండల పరిధిలోని సిజి ప్రాజెక్టు వద్ద ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు తమ సమస్యలను ఆయన ముందు ఏకరవు పెట్టారు. పాఠశాలలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల కంటే వంట మనుషులు పని మనుషుల పెత్తనం ఎక్కువగా ఉందని వాపోయారు. పని మనుషులు విద్యార్థులను చులకన భావంతో చూడడమే కాకుండా చీపుర్లతో కొట్టడం, బట్టలు ఉతికించడం చేయిస్తారని, వారికి ఎదురుచెబితే దుర్భాషలాడుతారని, ఒక్కోసారి చేయి కూడా చేసుకుంటారని ఆవాదన వ్యక్తం చేశారు. ఏఎన్‌ఎంకు వైద్యంపై అవగాహన లేదని, రోగం ఒకటైతే మందులు వేరే ఇస్తారని, తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా భయంగా ఉందని, బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నామని తెలిపారు. దీంతో స్పందించిన ఆయన సోమవారం వర్కర్లందరినీ బదిలి చేయాలని డిటిడబ్ల్యూను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాఘవేంద్ర, డిటిడబ్ల్యూ మోహన్, తహసీల్దార్ మధు నాయక్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర నాయుడు, రాయలసీమ అధ్యక్షుడు మూడే ప్రసాద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు

ప్రజాశక్తి గుడిబండ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని మహిళలు జ్యోతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు..అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ భూతరాజు. సింగల్ విండో అధ్యక్షుడు చంద్రప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హనుమంతరాయప్ప, పాతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రక్తపరీక్షల మెటీరియల్ పంపిణీ

ధర్మవరం టౌన్ : ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో రక్తపరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను ఓ దాత అందజేశారు. పట్టణంలోని గీతానగర్‌కు చెందిన దాత శివయ్య రూ.3వేలు విలువ చేసే మెటీరియల్‌ను ఆస్పత్రి సూపరింటెండెంట్ వద్దులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్లు జయమ్మ, అశోక్‌రెడ్డి, కృష్ణకాంత్, హరి సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఓబులదేవరచెరువు : మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శనివారం పరామర్శించారు. ఓడి చెరువులో ఈడిగ ప్రభాకర్ మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని పల్లె మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఎస్సీ కాలనీలో మృతి చెందిన మాల బయన్న కుటుంబాన్ని పరామర్శించారు. అదే కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న నరసింహులును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, షబ్బీర్, ఆరిఫ్ ఖాన్, సౌకీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలకు డిమాండ్

కొత్తచెరువు : ఐకెపిలో అక్రమాలకు పాల్పడిన సీసీలు, యానిమేటర్లు, శ్రీనిధి అకౌంటెంట్లపై సమగ్రమైన విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంజనేయులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూకొత్తచెరువులోని ఐకెపి కార్యాలయంలో రూ. 35 లక్షల వరకు నిధులను స్వాహా చేశారని ఆరోపించారు. విచారణ నిర్వహించి బాధితుల నుండి స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ నాయకులు వెంకటనారాయణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికలే లక్ష్యంగా పనిచేద్దాం...

మడకశిర : పదవులు అలంకరించడానికి పరిమితం కాకుండా 2024 లో జరగబోవు ఎన్నికల దృష్ట్యా ఉంపకొని పార్టీని అధికారంలో తీసుకురావడానికి ప్రతి ఒక్కరు పని చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ తిప్పేస్వామి అన్నారు. శనివారం పట్టణ లోని బాలాజీ నగరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీ క్యాడర్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అగళి జడ్పీటీసీ ఉమేష్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి : పల్లె

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి పై తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పని చేశామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఉమ్మగొండపల్లి వద్ద ఆయన హయాంలో నిర్మించిన రోడ్డు వద్ద సెల్ఫీ తీసుకొని అధికార వైసిపికి సవాలు విసిరారు. వందేళ్లు పైబడిన ఈ గ్రామానికి కనీసం రోడ్డు లేని పరిస్థితుల్లో టిడిపి హయాంలో అందుకు అనుమతులు సాధించి, దాని నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి ఎమ్మెల్యేకు సవాలు విసురుతున్నానని , ఆయన హయాంలో ఆలాంటి రోడ్డు ఎదైనా వేయదలచినకనీసం రోడ్డు పై ఉన్న గుంతలకు మట్టి వేసి పుడ్చినా చాలని ఎద్దేవా చేశారు.

రక్త హీనత పై అవగాహన

లేపాక్షి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మండల పరిధిలో ఉన్న గర్భిణులకు రక్త హీనత గురించి శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. రక్త హీనతకు గురి కాకుండా ఉండటానికి పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునేషన్ అధికారి కృష్ణయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి కుమారి, సిడిపిఒ రెడ్డి రమణమ్మ , మండల వైద్యాధికారులు డాక్టర్ వెంకట చిరంజీవి , డాక్టర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

పరిగి : ప్రపంచ దరిత్రి దినోత్సవం సందర్భంగా పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ మురళీధర్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి ,పూర్వ విద్యార్థి అశ్వర్థ, క్లాసికల్ డాన్సర్ చతుర్వేది, సోషల్ ఉపాధ్యాయులు మోకా ప్రజ్వల్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చదనం అభివృద్ధికి కృషి

కొత్తచెరువు : పచ్చదనం అభివద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని పర్యావరణవేత్తలు పిలుపునిచ్చారు. రంజాన్, అక్షర తతీయ సందర్భంగా శనివారం పలువురు పర్యావరణవేత్తలు స్థానిక సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. 'ధరిత్రి దినోత్సవం' పురస్కరించుకొని మొక్కలు నాటినట్లు ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు. పండుగ రోజు, ప్రముఖ దినాల్లో మొక్కలు నాటడం అలవర్చుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిములు పాల్గొన్నారు..

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన భువనేశ్వర్ పీఠాధిపతి

లేపాక్షి : మండల కేంద్రంలోని దుర్గా పాపానసేశ్వర ఆలయాన్ని శనివారం భువనేశ్వర్ పీఠం పీఠాధిపతి కమలానంద భారతి స్వామీజీ సందర్శించారు. అర్చకులు ఆయనకు ఆలయ విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. వారి వెంట గ్రామస్థులు రామాంజనేయులు, చలపతి, నరసింహమూర్తి, తదితరులు ఉన్నారు

వీరాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

తనకల్లు : మండల పరిధిలోని తవళంలో ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ఎద్దుల పరుష, తిరుణాల, బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎద్దుల దూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభువుగా వెలసిన తవళం వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఏటా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, ఈ కార్యక్రమానికి తోడ్పడుతున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. పరుషలో రైతులు పాల్గొని ద్దులను విక్రయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్వామి వారి కరుణా కటాక్షం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఆలయ కమిటీ సభ్యుడు నీలకంఠారెడ్డి, శ్రీహరిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా

రొద్దం : మండల కేంద్రమైన రొద్దంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న వారిని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సవిత శనివారం పరామర్శించారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు తల్లి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకొంటుండగా ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు. అలాగే రొద్దం సీనియర్ నేత రాజారావును పరామర్శించారు. రాగిమేకలపల్లి గ్రామంలో మబ్బాషా ఇంట్లో రంజాన్ పండుగ సందర్భంగా విందుకు హాజరయ్యారు. టిడిపి నాయకులు రొద్దం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవిందరాజు లు అనారోగ్యంతో వారం క్రితం మతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నీరుగంటి వీరాంజనేయులు, అక్బర్, త్రివేంద్రం నాయుడు, కల్లుకుంట హనుమంతు, సిద్దన్న, లోచెర్ల చిన్న వెంకటరాముడు, లింగప్ప, క్రిష్టప్ప సుబ్బరాయుడు, ఎంఆర్‌పిఎస్ నాగరాజు, కుర్లపల్లి రామంజి, మబ్బాషా, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మల్బరీ తోటపై విషప్రయోగం దుర్మార్గం : టిడిపి

విషప్రయోగం జరిగిన పంటను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రొద్దం

రాజకీయ కక్షలతో మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బీదనపల్లి మంజుకు చెందిన మల్బరీ తోటపై విష ప్రయోగం చేయడం దుర్మార్గమైన చర్య అని సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు బికె పార్థసారధి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. విష ప్రయోగం చేసిన తోటను శనివారం వారు పరిశీలించారు. అనంతరం బికె మాట్లాడుతూ కంబాలపల్లి సర్పంచ్ మంజు తండ్రి రామాంజనేయులు ఐదెకరాల్లో మల్బరీ పంట సాగు చేశాడు. పంట కోతకు వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు విష ప్రయోగం చేయడంతో రైతు రూ.2 నుంచి రూ.4 లక్షల వరకు నష్టపోయాడని తెలిపారు. రాజకీయ కక్షలు ఉంటే ముఖాముఖి తేల్చుకోవాలి తప్పా ఇలా రైతుల పొట్టకొట్టడం విష సంస్కృతి అంటూ హెచ్చరించారు. దీనికి తోడు రెండు నెలల క్రితం ఇదే రైతు సిరికల్చర్ షెడ్డు నిర్మించేటప్పుడు రాజకీయ కక్షలతో గ్రామస్థాయి నాయకుల ఒత్తిడి మేరకు పెనుగొండ ఎమ్మెల్యే శంకర నారాయణ నిలిపివేయించారని మండిపడ్డారు. దానిపై బాధితుడు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొన్నారని వివరించారు. ఇది రొద్దం మండలంలో రెండవదని, నా 35 ఏళ్ల రాజకీయ చరిత్రలో తొలుత కుర్లపల్లిలో మారుతి రెడ్డి అనే రైతుకు జరిగిందని, ఇది రెండవది అని మండిపడ్డారు. ఎమ్మెల్యే శంకర నారాయణ గ్రామానికి వెళ్లి పొలాన్ని పరిశీలించి నిందితులను శిక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి ఆగంతకులకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. సవిత కూడా పంటను పరిశీలించి రైతు మంజును పరామర్శించారు. పోలీసులు కూడా పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జీవీపీ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి, ప్రధాన కార్యదర్శి మురళి, సర్పంచ్ మంజు, మాధవనాయుడు, టైలర్ ఆంజనేయులు, వీరాంజి, త్రివేంద్రం నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి అమానుషం

పెనుకొండ, మడకశిరలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొన్న నాయకులు

పెనుకొండ : యరగొండపాళెంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ గూండాల రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పేర్కొన్నారు. శనివారం అయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని దౌర్భాగ్యకరమైన పరిస్థితులను వైసీపీ ప్రభుత్వంలో చూడాల్సివస్తోందన్నారు. ప్రతిపక్ష నాయకుడి కాన్వాయ్ పై రాళ్లు విసరడం, భద్రతా సిబ్బంది తలలు పగలగొట్టడం ఎప్పుడైనా చూశామా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో భాగస్వామి అయిన కేబినెట్ మంత్రి చొక్కా విప్పేసి రోడ్లపైకి వచ్చి ఏం సందేశమిస్తున్నారన్నారు.బీహార్, ఉత్తర ప్రదేశ్ ల కంటే ఏపీలో పరిస్థితులు దిగజారిపోతుండటం బాధాకరమన్నారు. యరగొండపాళెం ఘటనపై సీఎం జగన్మోహన్ రెడ్డి సిగ్గుతో తలదించుకోవడంతో పాటు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట : జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పై రాళ్ల దాడి అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో సవితమ్మ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ వైస్ సర్పంచి సుబ్రహ్మణ్యం, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, దాదు, ఫయాజ్ సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : యరగొండపాళెంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైసీపీ గూండాల రాళ్ల దాడిని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి ఖండించారు. శనివారం మండలంలోని ఆర్. మరవపల్లి గ్రామంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చరిత్రలో ఎప్పుడూ చూడని దౌర్భాగ్యకరమైన పరిస్థితులను వైసీపీ ప్రభుత్వంలో చూడాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే వైసీపీ ప్రభుత్వమే ప్రజల బట్టలిప్పేలా కనిపిస్తోందన్నారు.

మడకశిర : జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి అల్లరి మూకలు రాళ్ల దాడికి పాల్పడడం అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ఠ అని మాజీ ఎమ్మెల్యే ఈరన్న దుయ్యపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ సభలకు లభిస్తున్న ప్రజాదరణ చూసి తాడేపల్లి ప్యాలెస్ వణుకుతోందని ఎద్దేవా చేశారు. అందుకే ఎర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని, వివేకా హత్య కేసు నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు వైసీపీ డైవర్ట్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. మంత్రి హోదాలో ఉన్న ఆది మూలపు సురేష్ బాధ్యత మరచి వీధి రౌడీలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రకాష్, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వత్థప్ప, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, క్రిష్టప్ప, శ్రీనివాసులు, చెన్నయ్య, కరియన్న, తదితరులు పాల్గొన్నారు .

తనకల్లు: ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబుపై వైసిపి కార్యకర్తలు రాళ్ల దాడి చేయడం పిరికిపంద చర్య అని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు రోడ్ షోను అడ్డుకునేందుకు వైసిపి కార్యకర్తలు ముందస్తు ప్రకారం దాడికి తెగబడ్డారని, నిరసన పేరిట మంత్రి ఆదిమూలపు సురేష్ నేతత్వంలో అరాచకానికి పాల్పడ్డారన్నారు. ప్రతిపక్ష నేతపై వైసిపి అల్లరిమూకల తీరు దుర్మార్గమని, మంత్రి తాగుబోతులను పోగేసి చంద్రబాబు పర్యటనలో అలజడికి కుట్ర పన్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి భంగపాటు తప్పదని స్పష్టం చేశారు.

పుట్టపర్తి రూరల్ : జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై అధికార పార్టీ నాయకులు రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య అని దానిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండల కన్వీనర్లు విజయకుమార్, రామాంజనేయులు, నాయకులు సామకోటి ఆదినారాయణ, నీళ్ల రమణ, అంబులెన్స్ రమేష్, కొత్తపల్లి జయప్రకాష్, సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్‌పై వైసిపి రౌడీ మూకల దాడి పిరికిపంద చర్య అని, ఏపిలో శాంతి భద్రతలు కాపాడటంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. చంద్రబాబుకు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు అభివద్ధిని పక్కకు పెట్టి ప్రతిపక్ష పార్టీల పాదయాత్రలు, బహిరంగ సభలను అడ్డుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం దళితులపై దాడులు చేసినప్పుడు మంత్రి ఆదిమూలపు సురేష్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఆయనను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

పెరిగిన ధరలతో సామాన్యులపై భారం

ప్రజాశక్తి - రొద్దం

రాష్ట్రంలో నిత్యావసర వస్తువులపై పెరిగిన ధరలు ప్రజలకు భారంగా మారాయని టిడిపి నాయకులు అన్నారు. శనివారం మండలంలోని పెద్దకోడిపల్లిలో నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో కూడిన కరపత్రాలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న ముత్యాలప్ప, గోపాల్, నరసింహులు, బత్తప్ప, నాగప్ప, క్రిష్టప్ప, గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తచెరువు : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకనం ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. అంతకుముందు డిఈఓ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రయివేటు పాఠశాలల యూనియన్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మూల్యాంకనం ప్రక్రియలో పాల్గొన్న ఉపాధ్యాయులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు మూల్యాంకన రెమ్యునరేషన్‌ను ముఖ్యమంత్రి పెంచారని ఆయనకు కతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల బదిలీలు, డిఏ సమస్యలను సీఎం దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట డీఈవో మీనాక్షి, ఏడి నాగరాజు, హెచ్ఎం చిన్న కష్ణారెడ్డి, యూనియన్ నాయకులు రామిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, తదితరులు ఉన్నారు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వైసిపి నాయకుడికి గాయాలు

కొత్తచెరువు : కొత్తచెరువు ఎస్సీ కాలనీ చెందిన వైసిపి నాయకులు, విద్యా కమిటీ చైర్మన్ పెయింటర్ గిరిబాబు శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈయన ధర్మవరంలో పెయింటింగ్ పనులు నిర్వహిస్తున్నందున ఆ పనులను చేయడానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా బసంపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కారు మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గిరిబాబు కుడికాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. ఈ మేరకు ధర్మవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రిప్ పైపులు దగ్ధం

చిలమత్తూరు : మండల పరిధిలోని వీరాపురం గ్రామపంచాయతీ భూపసముద్రం గ్రామంలోని రైతు రవింద్ర రెడ్డి పొలం వద్ద డంపు చేసిన డ్రిప్ పైపులు విద్యుత్ ప్రమాదంతో దగ్ధమయ్యాయి. దాదాపు రూ. 8 లక్షలు విలువచేసే డ్రిప్ పైపులు, పీవీసి పైపులు, టమోట చెట్లు కోసం ఏర్పాటు చేసిన కట్టెలు కాలి బూడిదయ్యాయి. వీటితో పాటు పొలంలో ఉన్న చింత చెట్టు, 15 కొబ్బరి చెట్లు కాలిపోయాయి. ఈ సందర్భంగా రైతు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ 8 ఎకరాల పొలంలో డ్రిప్ సిస్టం కోసం పైపులు కొనుగోలు చేశానని ఐతే వాటిని అమర్చే లోపలే ప్రమాదం జరిగిందని వాపోయారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పేకాట జూదరులు అరెస్టు

లేపాక్షి : మండల పరిధిలోని పులమితి పంచాయతీ పరిధిలోని సడ్లపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. అలాగే ఆరు బైకులు, రూ. 6 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. దాడుల్లో పోలీసులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిలమత్తూరు : మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు 44 వ జాతీయ రహదారి హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. అక్బర్(55) అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలు గా కొడికొండ చెక్‌పోస్టులో హోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం పెట్రోల్ బంక్ దగ్గర కాలినడకన రోడ్డు దాటుతున్న అక్బర్‌ను హైదరాబాద్ వైపు నుండి బెంగుళూరు వైపు వెలుతున్న బోలెరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అక్బర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం కౌలేపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ కుమార్తె అంబిక (11) విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న విజయలక్ష్మి ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు బంగారు కృష్ణమూర్తి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ధర్మవరం టౌన్ : పట్టణంలో ప్రైవేటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని వనటౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు శనివారం రాత్రి ప్రధాన కూడళ్లలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తోపుడుబండ్లను తొలగింపచేశారు. అంతేకాకుండా ఆటోలు నడిరోడ్డుపై ఎక్కడిపడితే అక్కడ పార్కింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని, ఇకపై ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిమానాలు విధిస్తామని సిఐ హెచ్చరించారు.

స్టిక్కర్లు అందజేస్తున్న నాయకులు

అప్రాచెరువులో 'మా నమ్మకం నీవే జగనన్న'

ప్రజాశక్తి - బత్తలపల్లి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం సుసంపన్నగా ఉందనిసచివాలయ మండల కన్వీనర్ జయరాంరెడ్డి అన్నారు. మండలంలోని అప్రా చెరువు గ్రామంలో శనివారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ. మీకు ఏయే పథకాలు అందాయని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అప్రాచెరువు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు రంగారెడ్డి, సచివాలయ కన్వీనర్ రాజు వీరారెడ్డి, మనోహర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, బండి వీరనారప్ప, అంకె వీరనారప్ప, దివాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

పెనుకొండలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

హిందూపురంలో ముస్లిం సోదరుల ప్రార్థనలు

హిందూపురం : క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన, నియమ నిష్టలతో కఠిన ఉపవాస దీక్షల కలయికే పవిత్ర రంజాన్ పండుగ అని మేళాపురం సున్నీ జామీయ మసీదు మౌలానా ఖమర్ ఆలి ఖాద్రి అన్నారు. శనివారం పట్టణంలో రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకొన్నారు, ఈ సందర్భంగా అల్ హి లాల్ పాఠశాల ఆవరణంలో ఉన్నా ఈద్గా మైదానం, మేళాపురం సున్నీ జామీయ ఈద్గా మైదానం, కోట, రహమత్‌పురం, మోడాల్‌కాలోని, శాంతినగర్, గౌసీయ మసీదు తదితర ప్రాంతాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో ముస్లీం సోదరులతో కలిసి ఎపి ఆగ్రోస్ చైర్మేన్ నవీన్ నిశ్చల్, టిడిపి ఇన్‌చార్జ్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాలాజి మనోహర్‌తో పాటు ఆయా పార్టీల ముఖ్య నాయకులు, జామీయ మసీదు కమిటీ ముత్వల్లీ నురూల్లా, సున్నీ జామియా మసీదు ముత్వల్లీలు తదితరులు పాల్గొన్నారు. అల్ హి లాల్ ఈద్గ మైదానంలో జరిగిన ప్రార్థనల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, తలహాఖాన్, సిద్దిక్‌షేర్, గౌసియా మసీదుల్లో రహమతుల్లా సేర్ ఆయా ప్రార్థన ఈద్గ మైదానాల్లో ఆయా ముత్వల్లీలు, మౌలానాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కట్ల భాష ఆద్వర్యంలో పెద్ద వేలాది మందికి శీతల పానియాలు పంపిణీ చేశారు. రంజాన్ సందర్భంగా వైసిపి, టిడిపి, ప్రజా సంఘాల నాయకులు ముస్లీం సోదరులకు ఈద్గ మైదానంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బత్తలపల్లి : రంజాన్ మాసంలో చేపట్టే ఉపవాస దీక్షలు అత్యంత పవిత్రమైనవనిఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ నాయకులు కరీంసాబ్, బాబాన్, అబ్దుల్ రజాక్, నడిమింటి షాషు , మౌలా, కాశింవలి, జిక్రియా, దాదాఫీర్, చికెన్ దాదా, అలీమౌలా, హసన్వలీ, షాపూ, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కోటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలో రంజాన్ వేడుకలను శనివారం ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని కేతిరెడ్డికాలనీలో గల ఈద్గా మైదానంలో మత పెద్దలు, ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం ముతవల్లులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రంజాన్ పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో మెలగాలని ఆకాక్షించారు.

గాండ్లపెంట : మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ ఘనంగా నిర్వహించారు.

పెనుకొండ : రంజాన్ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోదరభావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ముస్లిం సోదరీ, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నమాజు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మాణిక్యం బాబా, దర్గా కమిటీ మేనేజర్ ఆతావుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు శనివారం ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రొద్దం : మండలంలోని ఆయా గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కదిరి అర్బన్ : రంజాన్ పర్వదినం సందర్భంగాఈద్గా వద్ద వేలాది మంది ముస్లింలతో కలసి స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈప్రార్థనల్లో ఎమ్మెల్యే,తో పాటు మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, వైసీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మతపెద్దలు ఉన్నారు.

తలుపుల : స్థానిక కుమ్మరపేట సర్ఫుద్దీన్ బాబా ఈద్గా మైదానంలో తలుపుల గ్రామపంచాయతీకి సంబంధించిన ఆరు మసీదులో ముస్లిం సోదరులు శనివారం రంజాన్ వేడుకలు నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఈద్-ఉల్-ఫితర్‌ను ముస్లిములు ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా ఉదయాన్నే స్థానిక ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. పెడపల్లి, వెంగళమ్మచెరువు, నీడిమామిడి, బీడుపల్లి, గ్రామాల్లో కూడా ఉదయాన్నే ముస్లిములు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పేదలకు దానధర్మాలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద పుట్టపర్తి రూరల్ ఎస్సై దాదాపీర్ భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు.

బుక్కపట్నం: రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాముదుర్తి, కష్ణాపురం, తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ముస్లిములు ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.